Title code: AP TEL16425.

ప్రతి అక్షరం ప్రజాహితం

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శనివారం 04-5-2024 సంపుటి :1 సంచిక :247 పేజీలు : 4 వెల : 5-00



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


## సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు




అమరావతి: ఆంధ్రప్రగతి వివేకా హత్య కేసులో వైకాపా అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఏప్రిల్ 16న జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పులివెందుల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు.పిటిషనర్ల తరఫున మురళీధర్‌రావు, గూడపాటి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై జిల్లా కోర్టులో కూడా సునీత తదితరులు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. సాధ్యమైనంత త్వరగా ఆ వ్యాజ్యాలపై విచారణ జరిపి, ఈనెల 8వ తేదీలోపు తగు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టులో వేసిన వ్యాజ్యాలపై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## జాబ్ క్యాలెండర్ పేరుతో నయ వంచన చేసిన జగన్



విశాఖపట్నం: ఆంధ్రప్రగతి జాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం జగన్ నయవంచనకు గురిచేశారని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. విశాఖ కంచరపాలెంలో స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్.. పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గణబాబు ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి. విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై బాలకృష్ణ తీవ్ర విమర్శలు గుప్పించారు. పసుపు అభివృద్ధికి సూచిక అని తెలిపారు. ఉత్తరాంధ్ర గడ్డమీద అడుగుపెడితే చాలు పౌరుషం వస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల గౌరవభిమానాలు అలా ఉంటాయని అన్నారు.

## రాష్ట్రంలో మండుతున్న ఎండలు..




హైదరాబాద్ :ఆంధ్రప్రగతి రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిల‌‌లాడిపోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది.దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇవాళ రాష్ట్రంలో 46 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో 46.7, జగిత్యాల జిల్లాలోని నేరెళ్లలో 46.7, సూర్యాపేట జిల్లాలోని మునగాలలో 46.7, ఖమ్మం జిల్లాలోని పమ్మిలో 46.7, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6, మంచిర్యాల జిల్లాలోని హాజిపూర్‌లో 46.5, కరీంనగర్ జిల్లాలోని వీణవంకలో 46.5, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో 46.4, నారాయణపేట జిల్లా ఉట్కూరులో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భానుడు తన ప్రతాపం చూపించాడు. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 46.7 డిగ్రీలు, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 29 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సూర్యాపేట జిల్లాలో 17 ప్రాంతాల్లో, యాదాద్రి జిల్లాలో 6 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## కాంగ్రెస్‌తో ఉన్నది ఇసుక దొంగలు..

నల్లగొండ :ఆంధ్రప్రగతికాంగ్రెస్ పార్టీతో ఉన్నది ఇసుక దొంగలు, కాంట్రాక్టర్లు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీతో మాత్రం అసలైన కార్యకర్తలు ఉన్నారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పరిధిలోని చండూరులో నిర్వహించిన రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.భువనగిరి పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురబోతుంది. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కానీ ఆ హామీలు అమలు కాలేదు. అయితే తిట్లు, లేకపోతే ఓట్లు కాంగ్రెస్ పని. మొదటి హామీ నెలకు రూ. 2500 మహిళలకు వేస్తాం అన్నారు. మహిళలకు రూ. 10 వేలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది. రెండో హామీ రూ. 15 వేలు రైతు బంధు ఇవ్వలేదు. బీఆర్ఎస్ పార్టీ కరోనా కష్ట కాలంలో ఉద్యోగుల జీతాలు బంద్ పెట్టి రైతులను ఆదుకుంది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీకి అందరి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టిండు. రుణమాఫీ చేయకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి.. ఆయన చేస్తే నేను రాజీనామా చేస్తా. అన్ని హామీలు అమలు చేస్తే నేను రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయను. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం కాంగ్రెస్‌కు ఓటయ్యాలా..? ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రభుత్వం పడిపోదు. పథకాల అమలుకు బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉంది.



రాష్ట్రంలో ధరల పెరుగుదలకు కాంగ్రెస్ కారణం అయ్యింది అని హరీశ్ రావు మండిపడ్డారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోర్జరీ సంతకం చేసి సస్పెండ్ అయినందుకు కాంగ్రెస్ పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చిందా..? అని హరీశ్‌రావు నిలదీశారు. బీసీ బిడ్డ క్యామ మల్లేష్‌ను గెలిపించి బీసీల సత్తా చూపాలి. పదేండ్ల బీజేపీ పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు. ధరల పెంపు, జీఎస్టీ, గ్యాస్ ధర పెంపు ఇలా అన్ని వ్యవస్థలు పతనం అయ్యాయి. కాంగ్రెస్ పాలనలో అన్ని బీఆర్ఎస్ పథకాలు మాయం అయ్యాయి. బీఆర్ఎస్ కార్యకర్తలను కోరుతున్నా.. తొమ్మిది రోజులు కష్టపడండి.. వచ్చే ఐదేళ్ళు మీ తరుపున కొట్లాడుతాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## నా తమ్ముడు అనిల్ ని గెలిపించండి

### - క్రోసూరు సభలో సీఎం జగన్ పిలుపు
### - పల్నాడు ప్రాంతానికి మంచి చేస్తాడని భరోసా

పెదకూరపాడు మే 3 ఆంధ్రప్రగతి నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా తమ్ముడు అనిల్ని మీ అందరూ మంచి మద్దతు ఇచ్చి గెలిపించండి అంటూ ముఖ్యమంత్రి వైసీపీ అధినేతవై.ఎస్.జగన్మోహన్రెడ్డి పల్నాడు ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు బహిరంగ సభలో సీఎం జగన్ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మంచి చేసే నాయకులను ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యుడు ఎన్.శంకరరావును నరసరావుపేట పార్లమెంట్ నుండి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పోలుబోయిన అనిల్ కుమార్ యాదవు మంచి మెజార్టీతో గెలిపించాలని సీఎం జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగాఉన్న అనిల్ కుమార్ యాదవ్ సీఎం జగన్ మోహన్రెడ్డికి అత్యంత సన్నిహితునిగా పేరొందారు.సిఎం జగన్ ఆదేశాలతో ఒక్క నిముషం కూడా ఆలోచించకుండా పల్నాడు ప్రాంతంలోని నరసరావుపేటపార్లమెంట్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమయ్యారు.నా దేవుడు జగన్ నా అన్న జగన్ అని అనిల్‌చెప్పుకుంటారు.సరిగ్గా సీఎం జగన్ కూడా నా తమ్ముడు అనిల్ అంటూ సభాముఖంగా ప్రజల సమక్షంలో వెల్లడించి అనిల్ కుమార్ యాదవ్ పట్ల తాను ఇచ్చే ప్రాధాన్యత ఎలా ఉంటుందో చాటిచెప్పారు.జగన్ మోహన్ రెడ్డి అనిల్ అని పేరెత్తగానే అభిమానులు, కార్యకర్తలు జై అనిల్ జై జై అనిల్ జై జగనన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అందరి సమక్షంలో అనిల్ వెన్నుతట్టి గెలిపించాలని సీఎం జగన్ పిలుపునివ్వటమే కాక, పల్నాడు ప్రాంతానికి అనిల్ మంచిచేస్తారు అంటూ, ఆ నమ్మకం తనకుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పల్నాడు ప్రాంతంలో అనిల్‌కుమార్ యాదవ్ పేరు మారు మ్రోగుతోంది.ఎంపీగా బీసీ బిడ్డ గెలవ బోతున్నాడు అని పల్నాడు.ప్రాంతంలోని బీసీలు బడుగు బలహీనవర్గాలు ముస్లిం మైనార్టీ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.కాగా ఈనెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే.



## మన భూములపై జగన్ పెత్తనం..

పొదిలి:ఆంధ్రప్రగతి రాష్ట్రంలో పింఛను దారుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా పొదిలి చిన్న బజారు కూడలిలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారురాష్ట్రంలో 1.5లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, ఒక్కో ఉద్యోగి 40 మందికి పింఛను ఇచ్చినా ఇంటింటికే వెళ్లి ఇచ్చే అవకాశం ఉందన్నారు. కానీ, అలా చేయకుండా సచివాలయానికి రమ్మని చెప్పి, అక్కడ కూడా ఇవ్వకుండా పండుటాకుల్లాంటి ముసలివాళ్లను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా రాజకీయ కుట్రలో సీఎస్ భాగం కావడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే నెలకు రూ.4వేల పింఛను ఇంటి వద్దే ఇచ్చే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు.‘‘40ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న మాగుంట కుటుంబాన్ని కాదని, తిరుపతి నుంచి ఎర్రచందనం స్మగ్లర్‌ను తీసుకొచ్చారు. ఒంగోలు ప్రాంతానికి నాయకుడు కావాలా? స్మగ్లర్ కావాలా? నల్లమల ఫారెస్ట్‌లో ఎర్రచందనం మొత్తం మాయమయ్యే పరిస్థితి వచ్చింది. అలాంటి వ్యక్తి ఇక్కడికి వస్తే ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. జగన్‌కు మంచి చేయడం తెలియదు కానీ, మాఫియాలు నడపడంలో మాత్రం దిట్ట. ఇసుక, మద్యం, గనుల మాఫియా డబ్బంతా జగన్‌కే వెళ్తోంది. ఉద్యోగులపై 1500 కేసులు పెట్టి వేధించిన సైకో ఈ ముఖ్యమంత్రి. 2014 తండ్రిలేని బిడ్డనని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. 2019లో చిన్నాన్నను చంపేశారని సానుభూతి నాటకమాడి ఓట్లు కొట్టేశాడు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. నాటకాల జగన్ రాష్ట్రానికి అవసరమా? భూమి మనది.. చుట్టూ ఉన్న హద్దు రాళ్లు, పట్టాదార్ పాస్‌బుక్‌పై ఫొటో జగన్‌ది. ఒక మనిషి అరాచకానికి పరాకాష్ట ఇది. రేపట్నుంచి మీ భూమికి ఒరిజినల్ దస్తావేజులు, పాస్ బుక్, అడంగల్ ఉండవు.. అన్నీ ఆన్‌లైన్‌లోనే. ఇదంతా జగన్ మాయ. మీ ఆస్తి ఇతరులకు రాయొచ్చు, తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకోవచ్చు.



# బాబు మేనిఫెస్టో పెద్ద మోసం

(మొదటి పేజి (తరువాయి)

తెలిపారు. అందుకే చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం, డిజిటల్ బోధన, 93శాతం పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ కల్పించామని తెలిపారు. అమ్మఒడి పథకం ఎప్పుడైనా ఇచ్చారా..? రైతు భరోసా ఎప్పుడైనా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. రైతన్నలకు పగటిపూట 9గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ కల్పించామన్నారు. 59నెలల మీ జగన్ పాలనలోనే ఇవన్ని విప్లవాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతీ పేదకు అండగా నిలుస్తూ.. పేదవాడు అప్పుల పాలు కావద్దని ఆరోగ్య శ్రీని విస్తరించామని తెలిపారు.

చంద్రబాబు మోసం.. ఆయనే మేనిఫోస్టో కూడా మోసమే

%చంద్రబాబు నాయుడి మేనిఫెస్టో మాయలు, మోసాలతో నిండి ఉంటాయని 2014 మేనిఫెస్టో రుజువు చేసింది. ఆయన విశ్వసనీయతను, సాధ్యం కాని హామీలను బీజేపీ కూడా అనుమానిస్తున్నదనడానికి తాజా ఉదాహరణ మేనిఫెస్టోలో కనిపించిందన్నారు.. ఏమైందో తెలుసా ? పైనుంచి బీజేపీ ఫోన్ చేసి అయ్యా.. నీ ఫోటో మాత్రమే పెట్టుకో.. మోదీ ఫోటో మాత్రం పెట్టొద్దు.. మేం ఒప్పుకోం అన్నారు. కూటమిలో ముగ్గురు ఉండి ఆ ముగ్గురి ఫోటోలు కూడా పెట్టుకునే పరిస్థితి లేదంటే చంద్రబాబు నాయుడు ప్రజల్ని మోసం చేయడానికి ఏ స్థాయిలో బరితెగించాడో అర్థమవుతున్నది అని జగన్ దుయ్యబట్టారు.

బాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలకు మంగళమే..

వైసీపీకి ఓట్లు- వేస్తే పథకాలు యథాతథంగా కొనసాగుతాయని, అదే చంద్రబాబుకు ఓటు- వేస్తే పథకాలు మాయమవుతాయని ప్రజలను హెచ్చరించారు. అధికారం పేరుతో గతంలో ప్రజా సొమ్మును దోచుకొని, దాచుకున్న వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. రాష్ట్రంలో మీ బిడ్డ జగన్ అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటరీ వ్యవస్థ తీసుకు వచ్చి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకువచ్చినది తన ప్రభుత్వమేనని గుర్తు చేశారు.

ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నది పేదవాడి తలరాతను భవిష్యత్తును మార్చేవన్నారు. ప్రజలకు మాట ఇస్తే పనిచేసే నాయకుడికి ఓటు- వేయాలని పిలుపునిచ్చారు. నాయకులు అంటే ప్రజల్లో నమ్మకం ఉండాలన్నారు. ఎన్నికల్లో తాను ఒక్కడే ఒకవైపు, తోడేళ్ల గుంపు మరోవైపు ఎన్నికల్లో బరిలో నిలిచాయని ధ్వజమెత్తారు. ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేయలేదని ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలను మాయ చేసేలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. గతంలో ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, బ్యాంకుల్లో బంగారం మాఫీ ఇలా మరెన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పథకాలు యథాతథంగా కొనసాగాలంటే వైసీపీని గెలిపించుకోవాలని, అది మీ చేతుల్లోనే ఉందని ఓటర్లకు తేల్చి చెప్పారు.

ఉచిత విద్యుత్ అంటే ఎలా ఇస్తారు, ఇక విద్యుత్ తీగల మీద దుస్తులు ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఇదే చంద్రబాబు విమర్శించారని, కానీ వైయస్సార్ హయాంలో రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతులకు రూపాయి కరెంట్ బిల్లు కట్టకుండా చేశారని చెప్పారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా మీ బిడ్డ జగనన్న అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్తు నిరంతరంగా 9 గంటలు ఇచ్చింది మీ జగన్ కాదా అని ప్రజలను అడిగారు. రైతుల కోసం వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు నిర్మించి సకాలంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, భరోసా పేరుతో పెట్టుబడి నగదు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించింది వైసీపీ ప్రభుత్వం కాదా అన్నారు. చంద్రబాబు హయాంలో రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేక రైతులకు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందక ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.

## జగన్‌పై పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు

(మొదటి పేజి (తరువాయి)

మీ ఇల్లు గాల్లో దీపం లాంటి పరిస్థితి ఎదుర్కొంటుంది. శాంతి భద్రతల విషయంలో తేడా రానీయబోము అని' పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.'ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడిగితే జగన్‌కు అవకాశం ఇచ్చారు. ఈ సారి మీ భవిష్యత్తు నిర్ణయించుకోవడానికి ఛాన్స్ తీసుకోండి. వైసీపీ ఎమ్మెల్యే కన్నబాబు భూములు దోచేస్తున్నాడు.

కన్నబాబు లేఔట్ల కోసం చుట్టుపక్కల ఉన్న భూములను కబ్జా చేస్తున్నాడు. 22 ఏలో ఉన్న భూములు తన పేరు మీద మార్చుకుంటున్నాడు. సింహాచలం ఆలయ భూమి ఆక్రమించుకొని, నిర్మాణం చేసే దిక్కులేదు.

కన్నబాబు లాంటి వారు ఉంటే, న్యాయం జరగదు. నేను బాధ్యతగా ఉంటా. ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి బాధ్యతగా ఉంచే బాధ్యత నాది. మీ సమస్యలను తీరుస్తా అని' పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు.

## బీజేపీ ఫేక్ వీడియోలు. హరీశ్ రావు గరం గరం

(మొదటి పేజి (తరువాయి)

మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపదించుకోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

## ఆఫ్‌లైన్‌లోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష: టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్: గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఓఎంఆర్ విధానంలోనే పరీక్ష ఉంటుందని వెల్లడించింది.గ్రూప్-1కోసం దాదాపు నాలుగు లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మార్చి 23 నుంచి 27 వరకు సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం

(మొదటి పేజి (తరువాయి)

చంద్రన్న బీమా అమలు చేస్తాంమళ్లీ చంద్రన్న బీమా అమలుచేస్తాం. సహజంగా మారణిస్తే రూ.5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షల బీమా కుటుంబానికి అందజేస్తాం. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పిస్తాం. అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు జారీ చేస్తాం. మండల కేంద్రాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుచేసి బీపీ, షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తాం.ం

## 130 స్కూళ్లకు బెదిరింపు మెయిల్..

### ఎన్నికల వేళ ఉగ్ర కుట్రేనా?

దిల్లీ: వందకు పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపు ఇ-మెయిల్స్ రావడంతో దేశ రాజధాని ఒక్కసారిగా ఉలిక్కిపడింది. డాగ్ స్క్వాడ్ బృందాలు, పోలీసులు విస్తృత తనిఖీలతో నగరం మొత్తం భయాందోళనలకు గురైంది. చివరకు అవి నకిలీ బెదిరింపు ఇ-మెయిల్‌లని ప్రాథమికంగా నిర్ధరించడంతో నగరం ఊపిరి పీల్చుకుంది. అయితే, ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసు లు.. ఉగ్ర కోణంలోనూ దర్యాప్తు మొదలుపెట్టారు.దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలోని వందకు పైగా స్కూళ్లకు బెదిరింపు మెయిల్స్ రావడాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు.. ఉగ్రకోణం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఉగ్ర కుట్ర, బెదిరింపు వంటి నేరాలకు సంబంధించి కేసు నమోదు చేసిన దిల్లీ పోలీసు విభాగం స్పెషల్ సెల్ పోలీసులు.. పూర్తిస్థాయిలో దర్యాప్తును మొదలుపెట్టారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని.. లోతైన దర్యాప్తు అవసరమని ఓ పోలీసు ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఇ-మెయిల్‌లో ఉన్నవి అరబిక్ పదాలని.. వీటిని ఎక్కువగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థలే వాడతాయన్నారు. 100పైగా స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపులుబుధవారం ఉదయం దిల్లీలోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్ కుంజ్, సాకేత్ స్కూళ్లకు తొలుత ఈ బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితో పాటు నోయిడాలో మొత్తంగా 130 పాఠశాలలకు ఇటువంటి ఇ-మెయిల్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్: భారాస నేత, మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి గాంధీభవన్‌కు వచ్చిన ఆయన.కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. ఇంద్రకరణ్‌రెడ్డికి పార్టీ కండువా కప్పిన దీపాదాస్ మున్షీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గాంధీభవన్‌కు వచ్చే ముందు భారాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కేసీఆర్‌కు పంపించారు.

## మహాత్మాగాంధీ కోరికను ప్రజలు నెరవేర్చనున్నారు

### రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ: దేశ ప్రజలు మహాత్మాగాంధీ ఆశయాన్ని నెరవేర్చి, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దేశ రాజకీయాల నుంచి తుడిచిపెడతారని భాజపా నేత, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం అన్నారు .ఈశాన్య దిల్లీ నియోజకవర్గ భాజపా అభ్యర్థి మనోజ్ తివారీ నామినేషన్‌కు ఆయన హాజరయ్యారు. తివారీ నామినేషన్‌కు మద్దతుగా వచ్చిన జనాన్ని ఉద్దేశిస్తూ రక్షణమంత్రి ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలు మనోజ్ తివారీని మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.భారత్ ప్రపంచం లోనే బలమైన దేశంగా ఎదగాలన్న మహాత్మా గాంధీ కోరికను ప్రజలు నెరవేర్చబోతున్నారని అన్నారు. "ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే బలమైన దేశంగా మారింది. ప్రపంచదేశాలతో సన్నిహిత సంబంధాలను కలిగిఉంది. మనం అంతర్జాతీయ వేదికల నుంచి మాట్లాడుతు న్నప్పుడు ప్రపంచం మొత్తం శ్రద్ధగా వింటుంది.

అలాగే మహాత్మా గాంధీకి మరో కోరిక కూడా ఉండేది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌ను రద్దు చేయాలన్నదే ఆ కోరిక. ఆయన కోరికను దేశ ప్రజలు నేడు తీర్చనున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ రాజకీయాల నుంచి తుడుచుపెట్టుకుపోతుంది" అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు.లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ స్థానాలను గెలుచుకొని క్లీన్‌స్వీప్ చేసేందుకు భాజపా కృషి చేస్తోంది.

## గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించొద్దు

### ఈసీకి కూటమి విజ్ఞప్తి



అమరావతి: గాజు గ్లాసు గుర్తుతో ప్రభావితం అయ్యే 13 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ గుర్తును జనసేనకు రిజర్వు చేయాలని కూటమి నేతలు మారోమారు ఈసీని కోరారు .జనసేన పార్టీ ఎన్నికల చిహ్నం గుర్తుపై కోర్టు ఆదేశాలు ఇచ్చిందని, కోర్టు ఉత్తర్వులను ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకుందని తెదేపా నేత వర్ల రామయ్య అన్నారు. జనసేన పోటీ చేసే పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకూ గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయించేందుకు వీల్లేదని అన్నారు.పార్లమెంట్ స్థానంలో జనసేన అభ్యర్థి లేకపోయినా ఆ పరిధిలోని అసెంబ్లీకి జనసేన పోటీ చేస్తే మిగతా చోట్ల గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయించొద్దని కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. ఒక అసెంబ్లీ స్థానంలో జనసేన పోటీ చేసినా, మిగిలిన ఆరు అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానానికి ఇతరులెవరికీ గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదన్నదే కోర్టు ఉద్దేశమని తెలిపారు. దీన్ని ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకొని, జనసేన పోటీ చేయని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తు ఇస్తామని చెబుతోందని అన్నారు. ఉత్తర్వులను ఎన్నికల కమిషన్ సరిగా అర్థం చేసుకోకపోవడం వల్ల తాము మళ్లీ కోర్టు మెట్లు ఎక్కాల్సి వస్తోందని వర్ల రామయ్య తెలిపారు.

## అది దేవెగౌడ ప్లానే.. సీఎం సిద్ధరామయ్య




యాద్‌గిర్: మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డారన్న ఆరోపణల వేళ హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు పారిపోవడం కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది.లోక్‌సభ ఎన్నికల వేళ ఈ వ్యవహారంపై అధికార, విపక్షాల నేతల పరస్పర నిందారోపణలు దుమారం రేపుతున్నాయి. ప్రజ్వల్ తప్పించుకొని విదేశాలకు వెళ్లేలా మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవెగౌడ ప్లాన్ చేశారని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపించారు. 'ప్రజ్వల్ విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు, వీసా ఎవరు ఇచ్చారు? అలా చేసింది కేంద్ర ప్రభుత్వమే. కేంద్రానికి తెలియకుండా వెళ్లగలరా? ఇదంతా మాజీ ప్రధాని దేవెగౌడ ప్లాన్" అని మీడియా ప్రతినిధులతో అన్నారు. ప్రజ్వల్ తప్పించుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వమే అనుమతించిందంటూ భాజపా చేసిన ఆరోపణలపై సిద్ధరామయ్య దీటుగా స్పందించారు.మాతృశక్తికి భాజపా అనుకూలమైతే.. అలాంటి అభ్యంతరకర వీడియోలు ఉన్నాయని తెలిసి ప్రజ్వల్‌కు ఎందుకు టికెట్ ఇచ్చింది? జేడీఎస్‌తో ఎందుకు పొత్తు పెట్టుకున్నారు? దీని అర్థం ఏమిటో చెప్పండి" అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ఈ వీడియోల లీకేజీ వ్యవహారంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రమేయం ఉందంటూ జేడీఎస్ నేత, మాజీ సీఎం కుమారస్వామి చేసిన ఆరోపణల్ని సీఎం కొట్టిపారేశారు. "ఈ వీడియోలు లీక్ అయ్యాయని కుమారస్వామి చెబుతున్నారు. ప్రజ్వల్ రేవణ్ణకు కార్తీక్ డ్రైవర్. తాను ఈ వీడియోలు, ఫొటోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను భాజపా నేత జి.దేవరాజే గౌడకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అంతేగానీ డీకే శివకుమార్‌కు ఇచ్చినట్లు ఎక్కడైనా చెప్పాడా? మరి అలాంటప్పుడు డీకే శివకుమార్ విడుదల చేశారని కుమారస్వామి ఎలా అంటారు?" అని మండిపడ్డారు. ఈ కేసు దర్యాప్తులో ఏం తేలుతుందో వేచి చూడాలని విలేకర్లకు సూచించారు. ఈ అంశంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతుందని, సిట్ దర్యాప్తులో తమ పార్టీ జోక్యం చేసుకోదని సీఎం చెప్పారు.ఇదిలాఉండగా, మహిళలపై ప్రజ్వల్ లైంగిక దాడికి పాల్పడినట్లు కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వ్యవహారంపై ఏడీజీపీ బీకే సింగ్ సారథ్యంలోని సిట్ అధికారుల బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ కేసులో కీలక నిందితులైన దేవెగౌడ తనయుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై కేసులు నమోదు చేసిన అధికారులు.. వారికి నోటీసులు పంపారు. ఆధారాల సేకరణలో నిమగ్నమైన సిట్ అధికారులు హాసనలోని హొళెనరసీపుర స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలితో పాటు వీడియోల్లో కనిపిస్తున్న మహిళలను గుర్తించి వారి నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

### ప్రజ్వల్ పాస్‌పోర్టు రద్దు చేయండి.. ప్రధానికి లేఖ

మరోవైపు, ఈ వ్యవహారంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మహిళలపై చేసిన దురాగతాలపై సిట్ విచారణ మొదలైందని తెలిపారు. సిటింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ ఏప్రిల్ 27న దౌత్య పాస్‌పోర్టుతో విదేశాలకు పారిపోయారని సమాచారం ఉందన్నారు. పలువురు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసును సిట్ దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో ఆయన పాస్‌పోర్టును రద్దు చేసేలా కేంద్ర విదేశాంగ శాఖ, హోం మంత్రిత్వ శాఖలను ఆదేశించాలని కోరారు.

దౌత్యపరమైన, పోలీస్, ఇంటర్నేషనల్ పోలీస్ ఏజెన్సీలతో సంప్రదించి ఆయన్ను కర్ణాటకకు తీసుకొచ్చేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సమాచారం సిట్ ఇస్తుందని పేర్కొన్నారు.

# ఆర్యవైశ్యులు సేవలో....విద్యార్థులు చదువులో ముందుంటారు.

**-మంచి చదువు గౌరవం పెంచుతుంది.-ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తాం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:
సమాజంలో ఆర్యవైశ్యులు సేవలో ముందుంటారని...విద్యార్థులు విద్యలో ముందుంటారనీ నంద్యాల వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి వాసు పేర్కొన్నారు.శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోని భవనంలో పది,ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటో,ప్రశంసా పత్రం,సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్యవైశ్యులు సేవాకార్యక్రమాలు చేయడంలో ముందు వుంటారని అన్నారు.ఆర్యవైశ్య విద్యార్థులు చదువులో మంచి ఫలితాలు సాదిస్తున్నారని అన్నారు.ఆర్థిక స్థోమత లేక ఎందరో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు.ఆర్యవైశ్యులు సహాయం చేస్తారు కానీ సహాయం అడగాలంటే ఇబ్బందులు పడతారని అన్నారు.మంచి చదువు చదివితే గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.చదువుకు ఆర్థిక సహాయం కావలనుకునేవారికి కాశీ అన్నపూర్ణ సత్రం వారు విద్యార్థుల చదువుకు సహాయం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే దాదాపు 27 కోట్ల సహాయం అందించిన విషయం గుర్తు చేశారు.తల్లిదండ్రులు లేని పిల్లలు ఐఎఎస్,ఐపిఎస్ విద్యను చదువుకోవడానికి ఉచితంగా బోధించడానికి అధ్యాపకులు ఉన్నారన్నారు.చదువుకొనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ఆపద్బాంధవ సొసైటి ,భవణాసి సేవా ట్రస్ట్ బవణాసి వాసు,మహేష్ లు సహకారం అందిస్తారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఇష్టమైన కోర్సుల్లో నే చేర్పించాలని బలవంతం చేయొద్దని అన్నారు.పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని ఉద్దేశించి పిల్లల్ని చులకనగా మాట్లాడవద్దని అన్నారు.తమ పిల్లల శక్తి మేర చదువుకు ప్రోత్సాహం అందించాలని అన్నారు.రాష్ట్రంలో పది,ఇంటర్ ఫలితాల్లో ఆర్యవైశ్య విద్యార్థిని,విద్యార్థులు జయభేరి మ్రోగించారని హర్షధ్వానాల మధ్య చప్పట్లు కొట్టి ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమం బైసాని రామ శేషు,అడ్డగాళ్ళ మధుసూధన్ రావు,నారాయణ,మిరియాల రామ్ ప్రసాద్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాబును నమ్మితే భవిష్యత్తు అంతా చీకటి

**-శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:చంద్రబాబు కూటమి అబద్దాల పుట్ట అని రాష్ట్ర ప్రజలు బాబును నమ్మితే అంతా చీకటి అవుతుందని నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డులో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషా వలి ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి కుమారుడు పోచా జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో గత ఐదు సంవత్సరాల జగనన్న పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు తెలియజెప్పుతూ రానున్న ఐదు సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, అలాగే నంద్యాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వార్డులో ప్రజలు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపించి అడుగున హారతులతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... టిడిపి కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో బాబు ఎప్పటిలాగే తన మార్కులు ప్రతిబింబించేలా అసత్యపు హామీలను పొందుపరిచారని, ఇక చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మితే భవిష్యత్తు చీకటిమయం అవుతుందని అన్నారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో తాము చేయబోయే హామీలను మాత్రమే పొందుపరిచామని, సాధ్యం కానివి అందులో ఏ ఒక్కటీ లేవన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబును ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని.. ఆ అక్కసుతో ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నారని, పింఛన్ పంపిణీ లో వృద్ధులను, వికలాంగులను, వితంతువులను అష్ట కష్టాలు పెడుతున్నారని అన్నారు. వాలంటీర్లపై చంద్రబాబు తరపున నిమ్మగడ్డ రమేష్ ఫిర్యాదు చేయడంతో ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయకుండా అడ్డుకున్నా రన్నారు. ఆ తర్వాత పెన్షన్లను సచివాలయంలో పంపిణీకి అనుమతిస్తే అక్కడ పంపిణీ చేయకుండా, ఈనెల పింఛన్లను బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు ఈసీకి సూచించారని అన్నారు. ఈసీ ఆదేశాల మేరకు బ్యాంకు ఖాతాలో వేసిన డబ్బులు పెన్షన్ దారులు తీసుకోవడానికి ఎండ తీవ్రతకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఈ పాపం చంద్రబాబుదేనని విమర్శించారు. సీఎం జగనన్న విజయమే తమ లక్ష్యంగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నామని, ప్రతి చోట వైఎస్ఆర్సిపి కి బ్రహ్మరథం పడుతున్నారని కచ్చితంగా ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి లకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మాట ఇచ్చి తప్పడం కాటసాని రామిరెడ్డి నైజం



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె మే 03:
బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కోయిలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లులు 9 సార్లు పెంచి, ఆర్టీసీ చార్జీలు పెంచి, నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజలను దోచుకుంది అని ఆరోపించారు.కాటసాని రామిరెడ్డి కప్పల వాగు పైన బ్రిడ్జ్ కడతా అని మాట ఇచ్చి, కేవలం మాటలకే పరిమితమైన్నాడు, చాలా చోట్ల సీసీ రోడ్స్ వేస్తా అని మాట ఇచ్చి మాట తప్పాడు, వల్లంపాడు లో ఎక్కడైనా సీసీ రోడ్స్ వేసి ఉన్న ఆ సీసీ రోడ్స్ కూడా నాశిరకంగా వేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక వల్లంపాడు లో మిగిలిన సీసీ రోడ్స్ అని నిర్మిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బీసీ అభిమానులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ పైనే తొలి సంతకం.-నారా లోకేష్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే03: మెగా డీఎస్సీ పైన తొలి సంతకం చంద్రబాబు నాయుడు చేస్తారని యువనేత నారా లోకేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నంద్యాలలో నిర్వహించిన యువగలం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైజాగ్ ను ఐటి హబ్ గా మారుస్తామని , నంద్యాలను సీడ్ హబ్ గా మారుస్తామని తెలిపారు యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశం కల్పించడం పాటు3000 నిరుద్యోగభృతి ఇస్తామన్నారు నంద్యాలలో 1700 కోట్లతో అభివృద్ధి పనులతో పాటు టిడ్కో ఇల్లు నిర్మించామన్నారు పోచ బ్రహ్మానంద రెడ్డి కల్తీ పత్తి విత్తనాల వల్ల ఎంతోమంది నష్టపోయారన్నారు సండే ఎమ్మెల్యేను ఇంటికి పంపండి అని పిలుపునిచ్చారు ఆంధ్రుడా మేలుకో ఎన్నాళ్లు ఉద్యోగం కోసం హైదరాబాదు బెంగళూరు వైపు చూస్తావ అన్నారు. అభివృద్ధి అంటే బటన్ నొక్కడం కాదు పరిశ్రమలు తేవాలి , యువతకు జాబు రావాలంటే బాబు రావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో సిఏ ఏ కు అనుకూలంగా వైసీపీ ఎంపీలందరూ ఓటు వేశారని, ఇప్పుడు బయటకు వచ్చి మైనార్టీలకు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు తనపై వైసీపీ ప్రభుత్వం ఎన్నో తప్పు కేసులు పెట్టిందని, చంద్రబా బుని అన్యాయంగా 53 రోజులు జైల్లో ఉంచారని, బాంబులకే భయపడనీ బాబు జగన్ కేసులకు భయపడతాడా అన్నారు. నంద్యాలలో అబ్దుల్ కలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునే లా వేధించారని, పోలీస్ కానిస్టేబుల్ చంపితే దిక్కులేదుఅన్నారు. మైనారిటీల సంక్షేమం తెలుగుదేశానికి సాధ్యమన్నారు. ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను నంద్యాల ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగుల కోసం విదేశీ విద్య పథకాన్ని తిరిగి తీసుకొస్తామన్నారు. రైతులకు ఇబ్బందిగా మారే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ భూమా బ్రహ్మానంద రెడ్డి ఏవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మరోసారి జగనన్నను శిల్పా రవి రెడ్డిని ఆశీర్వదించండి.

**-నాగిని రవి సింగా రెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే03:
రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలకు మంచి జరగాలంటే మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని అలాగే నంద్యాల నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి లను మరోసారి ఆశీర్వదించాలని, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీ అందించాలని కోరారు. పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ తౌహిద్ ఆద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అడుగడుగున పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు, కరపత్రాలను పంపిణీ చేసి కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగా రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మంచి జరగాలంటే జగనన్నను మళ్లీ సీఎం గా చేసుకోవాలని, నంద్యాల అభివృద్ధి చెందాలంటే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో నవరత్నాలు అన్నిటినీ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. నంద్యాలలో ప్రజల ఆశీర్వాదంతో 2019లో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని.
..మీ అందరి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయక ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. మరో సారి మీ అందరి చల్లని ఆశీర్వాదాలు ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పై అలాగే ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డి పై అందించాలని కోరారు. నంద్యాలలో వైఎస్ఆర్సిపి విజయం సాధించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.

# వైసిపితోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం.

**-నాగిని రవి సింగారెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:
వచ్చే ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 39 వార్డు,లో కౌన్సిలర్ వెంకటలక్ష్మి వార్డు ఇన్చార్జి లక్ష్మీనారాయణ స్థానిక వైసిపి నాయకులతో కలసి నాగిని రవి సింగారెడ్డి, ధరణి రెడ్డి ఇంటింటికి తిరిగి వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతు వైసిపితోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. అమలుకు సాధ్యమయ్యే హామీలను జగనన్న ఇస్తుంటే ఓర్వలేని టిడిపి నాయకులకు భయం పట్టుకుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వముతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని అన్నారుఈనెల 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో వైసిపి అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ,ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారిద్దరికీ మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసిఫ్ ,దాదా కలందర్ ఫైరోస్ ,వెల్డింగ్ భాష, చాంద్ బాషా ,ఖలీల్, హుస్సేన్ సా, కాజు , మోహిన్ ,సర్దార్, వెంకటనారాయణ, సుబ్రహ్మణ్యం ,రఫీ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03: నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం ఎస్ కూలూరు గ్రామ వైసిపి నాయకులు రామ్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డి , గోపవరం సుబ్బారెడ్డి , ఎద్దుల శశి , పుల్లయ్య తదితరులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు . వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి గోపాల్ రెడ్డి , కొట్టాల శివనాగిరెడ్డి , వీర సింహారెడ్డి , భాస్కర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి , గోపవరం రామేశ్వర్ రెడ్డి , ఏరాసు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపిన బలిజ సంఘీయులు.

- ఫరూక్ గారి గెలుపు కోసం కృషి చేస్తాం.
- వైసీపీ విధి విధానాలు నచ్చకే టిడిపిలో చేరాను డాక్టర్ రవి కృష్ణ.
- వైసిపి ప్రభుత్వం పూర్తిగా బలిజలను విస్మరించింది.
- ఎన్నికలలో వైసిపికి తగిన గుణపాఠం చెప్తాం బలిజ సంఘీయులు.

ఆంధ్రప్రగతి నంద్యాల మే03:
నంద్యాల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీలో చేరిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు, ఏవిఆర్ ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధం శెట్టి రాజా రామ్, నంద్యాల బలిజ సంఘం మాజీ అధ్యక్షులు రంగయ్య , మాజీ ఎంపీపీ జ్వాల తిరుమలేష్ , పాణ్యం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బలిజలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ టిడిపి పార్టీ అన్నారు .రాయలసీమలో మైనార్టీ లా తర్వాత బలిజల దే రెండవ స్థానం అన్నారు. 20 ఏళ్లలో ఆర్యవైశ్య, బలిజ సామాజిక వర్గాలకు అన్యాయం జరిగిందని .. ఎమ్మెల్యే పదవులు, మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కడం లేదన్నారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి బలిజ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలిజ లకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వాలని చెప్పడం జ్ఞానం వుందా అని ప్రశ్నించారు. అలాగే నంద్యాలలో బలిజ సంఘీయులకు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఇస్తానని హామీ ఇచ్చి వాటిని విస్మరించడం బలిజలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. కాబట్టి ప్రజలందరూ గమనించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తుందని ఒక నమ్మకంతో ఈరోజు ప్రముఖులు విద్యావంతులు మేధావులు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన నన్ను (ఎన్ఎండి ఫరూక్ ) , అలాగే నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.ఈ సందర్భంగా నూతనంగా తెలుగుదేశం పార్టీలో చేరిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా దివ్యాంగులకు సేవలు చేస్తున్నానని టిడిపి దివ్యాంగులకు ఎన్డీయే కూటమి లో జూలై నుంచి 6 వేలు ఇవ్వడం ఆకర్షణ కలిగించిందన్నారు పూర్తి వికలాంగులకు 10 వేలు పించన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అందరికీ ఇబ్బంది కల్గించే విధంగా వైసిపి చేయడం భాద కలిగిస్తుందని టిడిపి ప్రభుత్వం ల్యాండ్ టైటలింగ్ రద్దు



చేస్తామని చెప్పడంతో తెలుగుదేశం పార్టీల్లో చేరానని వైసిపి లో అసంతృప్తి ఉన్నానని బలిజ కళ్యాణ మండపం కు శిల్పా మోహనరెడ్డి హామీ ఇచ్చి నిధులు ఇవ్వలేక పోయారని అలాగే మున్సిపల్,మార్కెట్ యార్డు చైర్మన్ పదవులు ఇవ్వలేదని చివరకు వైస్ చైర్మెన్ అవకాశం కూడా ఇవ్వలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బలిజ సామాజిక వర్గాల్లో నాయకులకు సీట్లు కేటాయించలేదని కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఆరు జిల్లాల్లో ఒక్క డైరెక్టర్ పోస్ట్ ఇవ్వలేదని .ఎన్టీఆర్ కాంప్లెక్, సమ్మర్ స్టోరేజ్, పార్క్, సొంత స్థలాలు ప్రజలకు ఇచ్చిన ఘనత ఫరూఖ్ కె దక్కుతుందని అన్నారు . వ్యక్తిగత ప్రయోజనాలు, పదవులకు ఆశించి రాలేదన్నారు.
టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు గారు మాట్లాడుతూ వైసిపి నుంచి వలసల్లా టిడిపి లో చేరుతున్నారని . టిడిపి బలానికి రవి కృష్ణ మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విదేశీ విద్య విద్యార్థులకు దూరం అయిందన్నారు. బలిజల కు రిజర్వేషన్లు ఇవ్వమని బహిరంగ సభలో జగన్ చెప్పిన విషయం గుర్తు చేశారు. టిడిపిలో వున్న ఆదరణ వైసిపి లో లేదన్నారు. బలిజలను పూర్తిగా విస్మరించిన పార్టీ వైసిపి పార్టీ అని నంద్యాలలో స్థానిక నాయకులు బలిజల ను విస్మరించి చేతులు కాలాక ఆకులు పట్టు కున్న చందంగా ఒకరికి పదవులు ఇచ్చారని అన్నారు.
ప్రముఖ పారిశ్రామికవేత వర్ధం శెట్టి రాజా రామ్ నంద్యాలలో మైనార్టీ ల తర్వాత బలిజలు అధికంగా ఉన్న సామాజికంగా దెబ్బ తిన్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో బలిజ లకు అన్యాయం జరిగిందని అన్నారు. నంద్యాలలో 80 శాతం బలిజలు టిడిపి కి మద్దతు ఇస్తామని పేర్కొన్నారు.

## ఫారూక్ కు సంపూర్ణ మద్దతు తెలియజేసిన లారీ యూనియన్ అసోసియేషన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:నంద్యాల పట్టణంలోని లారీ యూనియన్ అసోసియేషన్ ఆఫీస్ నందు అధ్యక్షులు జి ఆనంద్ కుమార్ రెడ్డి, కార్యదర్శి చాంద్ భాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీటింగ్ లో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఖలీల్ (బబ్లు) పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. లారీ యూనియన్ అసోసియేషన్ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని , ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ట్రాన్స్పోర్ట్ రంగాన్ని అభివృద్ధి చేసి తగిన రాయితీలు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా లారీ యూనియన్ అసోసియేషన్ వారు శ్రీ ఎన్ఎండి ఫరూక్ కి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజర్ మహేష్ రెడ్డి , సభ్యులు కలాం భాష , మాబు బాషా , శ్రీనివాసులు , శేఖర్ , రమణ , ఖాదర్ భాష , మహమ్మద్ భాష , జిపిఎల్ రసూల్ తదితరులు పాల్గొనిఫారుక్ కి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## భారతి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ ఫంక్షన్ లో పాల్గొన్న... శిల్పామహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 03:నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో కొత్తగా ప్రారంభం అయినా భారతి డిగ్రీ కళాశాల లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు చివరి సెమిస్టర్ సందర్భంగా ఫరెవెల్ ఫంక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహిళా బ్యాంక్ చైర్మన్ శిల్ప నాగిని రెడ్డి, భారతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ వై నాగేశ్వరావు పాల్గొన్నారు.శిల్ప నాగిని రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో ప్రతి ఒక్కరు మంచి స్థాయిలో ఎదగాలని, ప్రతి ఒక్క విద్యార్థిని మంచి పొజిషన్స్ లోకి రావాలని అన్నారు. వొచ్చే ఏడాది భారతి గ్రూప్ ఆఫ్ కళాశాలలో పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీస్ కి క్యాంపస్ ఇంటర్వ్యూ జరిగేలా చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి గోకుల్

ఆంధ్ర ప్రగతి కోస్పాడు మే03:
నంద్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి నియోజకవర్గ పరిధిలోని సాంబవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాల్సిందిగా కోరారు. గత ఐదేళ్ల పాలనలో శిల్పా కుటుంబం కోట్లు దండుకుందే తప్ప నియోజకవర్గానికి ఎటువంటి సాయం చేయలేదని అన్నారు.

మళ్ళీ ఆ పార్టీకి ఓటేస్తే ఐదేళ్లు మనమీద పెత్తనం చెలాయిస్తూ.. నిధులన్నీ కాజేస్తారని అన్నారు. ఎప్పుడూ బయటి వాళ్ళకే కాకుండా ఈ సారి స్థానికుడినైన తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ



ఇచ్చారు. నంద్యాల మునిసిపాలిటీల్లో శిల్పా కుటుంబానికి దగ్గరి వ్యక్తులను పనుల్లో పెట్టారని వాళ్ళు ఏనాడూ కార్యాలయంలో ఉండరని అలాంటి వారికి నెలకు సుమారు రూ.9 లక్షల జీతాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ప్రజల డబ్బు కాదా.. ఆలోచన చెయ్యాలని కోరారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.

## మనోహర్ ను టీడీపీ ముంచేనా, గెలిపించేనా – గ్రౌండ్ రిపోర్ట్..!!

ఏపీలో పార్టీల ముఖ్య నేతల నియోజకవర్గాల్లో ఆసక్తి కర రాజకీయం కొనసాగుతోంది. కూటమి పార్టీలకు చెందిన ప్రధాన నేతల నియోజకవర్గాల్లో వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్న తెనాలి నియోజకవర్గంలో సమీకరణాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. టీడీపీ సహకారం పైన ఇంకా అనుమానాలు వీడలేదు. మనోహర్ ను గెలిపించుకోవటం పవన్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. దీంతో, తెనాలి కేంద్రంగా కొత్త రాజకీయం మొదలైంది. మనోహర్ కు కలిసొచ్చేనా తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలుపొందారు. స్పీకర్ గా పని చేసారు. ప్రస్తుతం జనసేనలో పవన్ తరువాత ఆయనే కీలక నేతగా ఉన్నారు. టీడీపీ, జనసేన పొత్తు విషయంలోనూ ముఖ్య భూమిక పోషించారు. ఇప్పుడు టీడీపీ, బీజేపీ మద్దతుతో మరోసారి తెనాలి బరి నుంచి పోటీ చేస్తున్నారు. వైసీపీ తరఫున రెండోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పోటీలో ఉన్నారు. తెనాలిలో ఎవరు గెలిస్తే ఆ పార్టీకే అధికారం దక్కుతుందనే సెంటిమెంట్ ఉంది. 1983 ఎన్నికల నాటి నుంచీ ఇది ఆనవాయితీగా వస్తోంది. అభ్యర్థులిద్దరూ ఒకే సామాజిక వర్గం.నియోజకవర్గంలో ఎస్సీ, కాపు, కమ్మ సామాజిక వర్గాలది కీలక పాత్ర. తటస్థంగా ఉండే ఆర్యవైశ్యుల ఓట్లు నిర్ణయాత్మకంగా ఉంటాయి.హోరా హోరీ పోరు నాదెండ్ల మనోహర్ కు సౌమ్యుడు, వివాదరహితుడుగా పేరుంది. కాపు, కమ్మ సామాజికవర్గాల ఓట్లు ఎక్కువగా ఉండడం. ప్రభుత్వంపై వ్యతిరేకత కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. అయితే..నియోజవకర్గంలో అందుబాటులో ఉండరనే ప్రచారం ఉంది. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ వర్గీయుల్లో కొంత



అసంతృప్తి కనిపిస్తోంది. పవన్ తెనాలి ప్రచార సమయంలోనూ రాజా పాల్గొనలేదు. చంద్రబాబు సైతం మనోహర్ కు మద్దతుగా తెనాలిలో ప్రచారం చేసారు., అయితే, వైసీపీ అభ్యర్ది శివకు మార్ కు స్థానికంగా గుర్తింపు ఉంది. అందరికీ అందుబాటులో ఉంటారనే పేరుంది. వైసీపీ తరపున గెలిచినా టీడీపీ వారికీ పనులు చేసిపెట్టడంతో పాటుగా స్థానిక సామాజిక సమీకరణాలు కలిసి వస్తాయనే నమ్మకం ఉంది.

## దక్షిణ భారతంపై మోదీ వివక్ష చూపుతున్నారు: మంత్రి తుమ్మల

ఖమ్మం: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ (ఒక్క సీట్ కూడా గెలవదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెజార్టీ పార్లమెంట్ స్థానాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం ఖమ్మంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రధాని మోదీ స్థాయి మరచి నిసిగ్గుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని విరుచుకుపడ్డారు.పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 400 ఎంపీ సీట్లు గెలిచి రిజర్వేషన్ మార్చాలనే కుట్రకు మోదీ ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు.అన్ని కులాలు, మతాలు అక్కున చేర్చుకునేలా ఇందిరాగాంధీ పాలన చేశారని కొనియాడారు. దేశంలో టెక్నాలజీ రంగంలో రాజీవ్ గాంధీ బాటలు వేశారన్నారు.ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ ప్రగతి కోసం రాహుల్ గాంధీ ఉన్నతంగా నిలబడ్డారని తెలిపారు. ప్రపంచంలో భారత్ ఆర్థికంగా నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వాగ్దానాలు మోదీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. విద్వేషాల పునాదుల మీద ఉత్తర భారతంపై ప్రేమ.. దక్షిణ భారతం పట్ల వివక్షగా మోదీ పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతి కేసులు నుంచి బయట పడటం కోసం బీఆర్ఎస్ బీజేపీతో లాలూచీ పడుతోందని మండిపడ్డారు.న్యాయవాది వామనరావు దంపతుల హత్య కేసు నిందితులకు సుప్రీం నోటీసులురేవంత్ రెడ్డినీ టచ్ చేయడానికి వీలు లేకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.